www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింద నెంబర్ ఫోన్‌కి చేయగలరు: ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

సంపుటి : 13 | సంచిక : 263 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 12 శుక్రవారం, డిసెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹3

Volume : 13 | Issue : 263 | Rangareddy | Editor : Yela.Purushotham | 12 Friday , December 2025 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# సర్పంచ్‌గా ఆశీర్వదించండి... ఐదేండ్లు అండగా ఉంటా

- గ్రామంలో విద్యా, వైద్యానికి మొదటి ప్రాధాన్యత
- యువతకు క్రీడా ప్రాంగణం, గ్రంథాలయ ఏర్పాటుకు కృషి
- గునగల్ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా
- కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- గున్ గల్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాసాని బుచ్చిరెడ్డి
- మద్దతు దారులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 11 ( నగరనిజం ) :** సర్పంచ్ గా గెలిచిన తరువాత ఐదేండ్లు అండగా ఉంటానని, ఓటర్లు ఆలోచించి కత్తెర గుర్తుకు ఓటు వేసి తనకు అవకాశం కల్పించాలని గునుగల్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం యాచారం మండలం గునుగల్ గ్రామంలో మద్దతు దారులతో కలిసి సర్పంచ్ అభ్యర్థి బాసాని బుచ్చిరెడ్డి ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో మహిళలు, గ్రామస్తులు తమకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలుకుతున్నారని అన్నారు. గ్రామంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, ఫించన్లు మంజూరుకు కొరకు కృషి చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పక్షాన నిలబడి, గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధి లైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, కులాలకు, మతాలకు అతీతంగా కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు, గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పేద ప్రజల సమస్యలను తీర్చడానికి ఎన్నికల్లో వచ్చానని, తనను గ్రామ ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తూ, ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడతానన్నారు. ప్రజా అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానన్నారు. కావున గ్రామ ప్రజలంతా కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీ గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, పాల్గొన్నారు.

# ' 6' వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి

- అభివృద్దే ధ్యేయం, ప్రజాసేవే మా లక్ష్యం
- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి
- గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- ముచ్చర్ల గ్రామ 6వ వార్డు మెంబర్ అభ్యర్థి ఊటు మల్లేశ్



రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 11 ( నగరనిజం ) : ఐదేళ్ల కాలంలో 6వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ముచ్చర్ల గ్రామ 6వ వార్డు మెంబర్ అభ్యర్థి ఊటు మల్లేశ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామంలో ప్రజల మద్దతుతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన 6వ వార్డు మెంబర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే 6వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. వార్డులో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతానన్నారు. 6వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామంలో 6వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. వార్డు ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉంటూ సేవలందిస్తానని అన్నారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తామని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని, వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. కావున మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకు ఓటు వేసి తనను 6వ వార్డు మెంబర్ గా గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. దయచేసి మంచి మనసుతో, మీ చల్లని దీవెనలతో ఆశీర్వదించి గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని కలిగించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు.

# నర్కూడలో గడ్డం శేఖర్ యాదవ్ జయకేతనం

- 1432 ఓట్ల భారీ ఆధిక్యంతో సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్న గడ్డం శేఖర్ యాదవ్
- హెూరాహెూరి పోరులో హస్తం హవా
- నర్కూడ లో కాంగ్రెస్ వారి విజయోత్సవ ర్యాలీ
- ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ నీరటి తన్వి రాజు ముదిరాజ్



**రాజేంద్రనగర్,డిసెంబర్ 11(నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి నానావల్ కుమార్ యాదవ్ పై 1432 ఓట్ల భారీ ఆదిక్యంతో విజయ ఢంకా మోగించారు.మరోవైపు భారీ విజయంతో నర్కూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీకి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా.... రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ ప్రత్యేక ఆహ్వానితురాలిగా హాజరయ్యారు. శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న గడ్డం శేఖర్ యాదవ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నర్కూడ గ్రామ సర్పంచ్ పదవికి ఆయన కాంగ్రెస్ మద్దతు దారుగా బరిలో దిగారు. మరోవైపు భారతీయ జనతా పార్టీకి చెందిన సీనియర్ నేత నానావల్ కుమార్ యాదవ్ భారతీయ జనతా పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగగా.... గులాబీ పార్టీ తరపున ఆ పార్టీ సీనియర్ నేత బూరుకుంట సతీష్ సతీమణి బూరుకుంట స్వాతి ఎన్నికల బరిలో నిలిచారు. ఈ నేపథ్యంలో నర్కూడ గ్రామ పంచాయతీకి త్రిముఖ పోటీ ఏర్పడింది. అయితే నర్కూడ గ్రామపంచాయతీ గురువారం రోజు జరిగిన ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి గడ్డం శేఖర్ యాదవ్ కు ఊహించని విధంగా బ్రహ్మరథం పట్టారు.గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 4000 ఓట్లు ఉండగా శేఖర్ యాదవ్ కు 2390 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయనకు ఏకంగా 1432 ఓట్ల మెజారిటీ రావడం విశేషం.



### గడ్డం శేఖర్ యాదవ్ విజయానికి క్రియాశీలక పాత్ర పోషించిన నీరటి తన్వి రాజు ముదిరాజ్

గడ్డం శేఖర్ యాదవ్ ను కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ గా గెలిపించడంలో మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ క్రియాశీలక పాత్ర పోషించారు. మొదటి నుండి జడ్పిటిసి స్థానానికి పోటీ చేయాలని గడ్డం శేఖర్ యాదవ్ భావిస్తూ వచ్చారు. అయితే నీరటి తన్వి రాజు ముదిరాజ్ సైతం జెడ్పిటిసికి పోటీ చేయాలని భావించారు. దీంతో ఇద్దరు మధ్యన పోటీ నెలకొన్న నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జోక్యం చేసుకొని ఇద్దరి మధ్యలో సయోధ్య కుదిరించారు. దీంతో ఎమ్మెల్యే రాజీ ప్రయత్నం ఫలించడంతో గడ్డం శేఖర్ యాదవ్ విజయం నల్లేరు మీద నడక అయ్యింది. కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ సందర్భంగా పెద్ద ఎత్తున బాలసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు కొడిగంటి చంద్రారెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, నీరటి తన్విరాజు ముదిరాజ్, నీరటి శేఖర్ ముదిరాజ్, శివాజీ, గౌతమి అశోక్, శ్రీనివాస్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ పాపి రెడ్డి కాలనీలో ఏకగ్రీవంగా కొత్త అసోసియేషన్ బృందం ఎంపిక





- **శ్రీ పాపి రెడ్డి కాలనీ, సాహెబ్ నగర్ కలాన్,**

**వనస్థలిపురం, 11 డిసెంబర్, (నగర నిజం) :**శ్రీ పాపి రెడ్డి కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అభివృద్ధి సంఘం తరఫున తెలియజేయదగినది ఏమనగాకాలనీలో ఐక్యత, శాంతి, పరస్పర సౌహార్దం కాపాడేందుకు, కాలనీ వాసుల సమక్షంలో, వారి సంపూర్ణ మద్దతుతో ఎటువంటి ఎన్నికలు నిర్వహించకుండా, ఏకగ్రీవంగా నూతన సంఘ బృందాన్ని ఎంపిక చేశారు.కాలనీ మొత్తం ప్రజలు ఒక వేదికపై చేరి, కలసికట్టుగా చర్చించి, అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రజల సహకారం, నమ్మకం, ఐక్యత ప్రతిఫలంగా ఈ కొత్త బృందం వెలుగులోకి వచ్చినది. ప్రజల సూచనలను ప్రధానంగా తీసుకుని ముందుకు సాగుతామని బృంద సభ్యులు తెలిపారు.కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడంలో ప్రతి నివాసి భాగస్వామ్యం కావాలని సంఘం విజ్ఞప్తి చేసింది.కొత్త సంఘ బృందం (2025%-2027)

**ప్రధాన బృందం:**

ప్రెసిడెంట్: ఇజ్జగిరి సాంబయ్యజనరల్ కార్యదర్శి: ఆర్. రవి నాయక్‌వైస్ ప్రెసిడెంట్లు: ఆర్. శ్రీరామ్, ఎస్.ఎం. బాషా, ఆర్. రూప్ సింగ్‌సలహాదారులు: ఎన్. జానకిరామ్, పి.సి. తిమోతి బాబు ఆర్గనైజింగ్ కార్యదర్శులు: ఎస్. మమత, డి. సుజాత, వై. సత్యవేణి

వర్కింగ్ ప్రెసిడెంట్లు: యు. శ్రీను, జి. సందీప్‌కోశాధికారులు: కె. రమేష్, బి. రమణ కల్చరల్ కార్యదర్శులు: జె. ఉమారాణి, ఎం. శిరీష, పి. అనూష, ఏ. మీనా జాయింట్ కార్యదర్శులు: కె. రమేష్, టి. నిఖిల్ అడ్వైసర్లు: టి. పురుషోత్తమ్, కె. రాములు, ఆర్. సురేష్ అధ్యక్షులు: జైరాం

కాలనీ దేవాలయ శాఖ బృందం చైర్మన్: టి. సుధర్శన్ రెడ్డి వైస్ చైర్మన్: వి. వెంకటేశ్వరరావు, అమర్సన్ జనరల్ కార్యదర్శి: ఛ. ఉదయ్ శ్రీ జాయింట్ కార్యదర్శులు: డి. శివశంకర్, ఎం. సరస్వతి, ఎం. అంజనేయులు, వెంకటేశ్వరమ్మ ఆర్గనైజింగ్ కార్యదర్శులు: జి. అరుణ, కె. ఉమావతి, ఛ. రమేష్, సి. కృష్ణవేణి, ఎన్. అరుణ కార్యవర్గ సభ్యులుకె. స్వాతి, పి. నీలమ్మ, జె. రజిని, ఎన్. చంద్రకళా, ఎస్. సుజాత, కె. సంగ, డి. వెంకన్న, కె. యాదగిరి, ఎస్. గిరిరాజ్, కె. కిరణ్, కె. వెంకటయ్య కాలనీ అభివృద్ధి, సేవ, ప్రజల భాగస్వామ్యం లక్ష్యంగా కొత్త బృందం చేపట్టిన ఈ ఏకగ్రీవ నిర్ణయాన్ని కాలనీ ప్రజలు అభినందిస్తున్నారు.





# ఓటు వేయడానికి వచ్చి బ్యాలెట్ పేపర్ చించేశాడు

- పెద్దషాపూర్ తాండా లో పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ హల్ చల్
- పొరపాటున ఒకరికి బదులు మరొకరికి ఓటు వేసిన నిందితుడు
- నిందితుడు సత్యనారాయణ పై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎన్నికల అధికారులు
- సత్యనారాయణ పై కేసు నమోదు చేసిన శంషాబాద్ పోలీసులు






**రాజేంద్రనగర్,డిసెంబర్ 11 (నగరనిజం ప్రతినిధి):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దషాపూర్ తాండా లో ఓ ఓటరు హల్చల్ చేశాడు.తాను వేయాల్సిన అభ్యర్థికి కాకుండా మరో అభ్యర్థి కి ఓటు వేసిన సదరు ఓటరు సత్యనారాయణ ఫ్రెస్టేషన్ తో ఏకంగా బ్యాలెట్ పేపర్ ను చించి వేశాడు.దీంతో ఎన్నికల అధికారుల ఫిర్యాదు మేరకు నిందితుడు సత్యనారాయణ ను అదుపులోకి తీసుకున్న శంషాబాద్ పోలీసులు....అతని పై కేసు నమోదు చేశారు.శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.శంషాబాద్ మండలం పెద్దషాపూర్ తాండా లోని బురుజుగడ్డ తాండా కు చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి గురువారం నాడు ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం 7వ వార్డు లో ఓటు వేసేందుకు వెళ్ళాడు.ఈ మేరకు 17/7 పోలింగ్ కేంద్రానికి వెళ్లిన సత్యనారాయణ ఓటు వేసే సమయం లో పొరపాటున తాను అనుకున్న అభ్యర్థికి కాకుండా మరో అభ్యర్థి కి ఓటు వేశాడు.ఇంతలో నాలిక కరుచుకున్న సత్యనారాయణ ఏమి చేయాలో దిక్కుతోచక చేతిలో ఉన్న బ్యాలెట్ పేపర్ ను చించి వేశాడు.దీంతో అవాక్కయిన పోలింగ్ కేంద్రం లోని ప్రిసైడింగ్ అధికారి ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో నిందితుడు సత్యనారాయణను అదుపులోకి తీసుకున్న పోలీసులు..... ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శంషాబాద్ పంచాయతీ పోరులో ఏరులై పారిన డబ్బు....!

- సర్పంచ్ పీఠం కోసం పోటా పోటీగా ఓటర్లకు డబ్బులు పంచిన అభ్యర్థులు
- ఒక్కో ఓటుకు 5000 నుండి 15 వేల వరకు పంపిణీ చేసిన అభ్యర్థులు..!

**రాజేంద్రనగర్,డిసెంబర్ 11 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పంచాయతీ పోరులో ధన ప్రవాహం కొనసాగింది. సర్పంచ్ పదవి కోసం పోటీపడ్డ వివిధ పార్టీలకు చెందిన మద్దతు దారు అభ్యర్థులు వేలకు వేలు ఓటర్లకు సమర్పించుకున్నారు. ఒక్కో అభ్యర్థి ఓటుకు 5000 నుండి 15 వేల రూపాయల వరకు ముట్ట జెప్పినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని 21 గ్రామపంచాయతీలకు గురువారం నాడు తొలి విడత ఎన్నికల సమరం ముగిసింది. అయితే పంచాయతీ పోరులో నిలబడ్డ అభ్యర్థులు ఈసారి ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు భావిస్తున్నారు. ప్రధానంగా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్,పాల్మాకుల్, పెద్దతూప్ర, ముచ్చింతల్,నర్కూడ, మల్కారం గ్రామపంచాయతీల పరిధిలో సర్పంచ్ పదవికి బరిలో నిలిచిన ప్రధాన పార్టీల మద్దతుదారు అభ్యర్థులు డబ్బులను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేసినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల మద్దతు దారు అభ్యర్థులు ఒక్కో ఓటుకు 5000





నుండి 15000 రూపాయల వరకు సమర్పించుకున్నట్లుగా తెలుస్తోంది. ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసిన వెంటనే అభ్యర్థులు ఓటర్లకు గాలం వేసే పనిలో పడ్డారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం పర్వం ముగిసిన వెంటనే అభ్యర్థులు ఓటర్లకు గాలం వేసే పనిలో పడ్డారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం నుండి గురువారం అర్ధరాత్రి వరకు ప్రధాన పార్టీలకు చెందిన మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థులు కంటిమీద కునుకు లేకుండా ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి ప్రయత్నాలు సాగించారు. ఈ మేరకు ఒక్కో ఓటుకు 5000 నుండి 15 వేల వరకు ముట్ట జెప్పినట్లు పెద్ద ఎత్తున గుసగుసలు





వినిపిస్తున్నాయి. శంషాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీల పరిధిలో ఒక్కో అభ్యర్థి రెండు కోట్ల వరకు ఖర్చు చేసినట్లుగా తెలుస్తోంది.మరోవైపు చిన్న చిన్న గ్రామపంచాయతీల పరిధిలో సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఒక్కో ఓటుకు 2000 నుండి 3000 వరకు చెల్లించినట్లు తెలుస్తోంది.

### ఎన్నికల గుర్తులను కానుకల రూపంలో సమర్పించిన వార్డు మెంబర్లు...!

ఇదిలా ఉండగా శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామపంచాయతీల పరిధిలో వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న పలువురు అభ్యర్థులు ఓటర్లకు కానుకల రూపంలో తాయిలాలు అందజేసినట్లు తెలుస్తోంది. ఆయా గ్రామపంచాయతీల పరిధిలో వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న పలువురికి గ్యాస్ స్టవ్, గ్యాస్ పొయ్యిలు ఎన్నికల చిహ్నం గా కేటాయించారు. దీంతో పలువురు అభ్యర్థులు తమ ఆర్థిక స్తోమతకు తగ్గట్టుగా గ్యాస్ స్టవ్ లు, గ్యాస్ పొయ్యిలు కానుకలుగా సమర్పించి ఓట్లు అభ్యర్థించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరికొన్ని చోట్ల అభ్యర్థులు మహిళలకు చీరలు పంచిపెట్టినట్లు తెలుస్తోంది. పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో పలుచోట్ల గ్యాస్ స్టవ్ లు, గ్యాస్ పొయ్యిలతోపాటు చీరలు సైతం పట్టుపడ్డాయి. ఈ నేపథ్యంలో ఓటర్లకు కానుకలు సమర్పిస్తూ పట్టుబడ్డ పలువురిపై శంషాబాద్ పోలీసులు కేసులు నమోదు చేశారు.

# రంగారెడ్డి జిల్లాలో ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు

- కలెక్టర్ నారాయణరెడ్డి
- శంషాబాద్ (మం) లోని పాలమాకుల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్ నారాయణరెడ్డి, జాయింట్ సీపీ గజారావు భూపాల్, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్



**రాజేంద్రనగర్,డిసెంబర్ 11 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్ మండలం తో సహా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రకటించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ముందస్తు చర్యగా 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని, గురువారం నాటి పోలింగ్ సందర్భంగా చెదురు మదురు ఘటనలు మినహా తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ ప్రకటించారు. గురువారం నాడు గ్రామపంచాయతీ తొలి విడత ఎన్నికల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అడిషనల్ సీపీ గజారావు భూపాల్, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్,అడిషనల్ డీసీపీ , శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్,శంషాబాద్ ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఏసీపీ కృష్ణ ప్రసాద్, శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ నారాయణ రెడ్డి..... 144 సెక్షన్ నేపథ్యంలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా ముగిసినందున సర్పంచ్, వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు అనంతరం ఉప సర్పంచ్ అభ్యర్థులను ఎన్నుకోవడం జరుగుతుందని కలెక్టర్ నారాయణ రెడ్డి వివరించారు. మరోవైపు తొలి విడత పంచాయతీ ఎన్నికల పోరు ముగిసిన నేపథ్యంలో త్వరలో జరగనున్న రెండో విడత, మూడో విడత ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ నారాయణరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఏసీపీ కృష్ణ ప్రసాద్,రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి, శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్, శంషాబాద్ ఎస్సై నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తి పెంచే విధంగా బోధనా పరికరాలతో విద్యాబోధన చేయాలి





- డీఈఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 11 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** బిజినపల్లి మండలం లోని వట్టెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని సైన్స్ ల్యాబ్ లో భౌతిక, రసాయన శాస్త్రాలకు సంబంధించిన సైన్స్ పరికరాలను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ల్యాబ్ లోని ఎలక్ట్రానిక్, సైన్స్ బోధన పరికరాలు పనితీరును,వాటి ఉపయోగాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు వివరించారు. రోజువారి విద్యా బోధనలో సైన్స్ పరికరాల, బోధన సామాగ్రి విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ల్యాబ్ లో ఉన్న ఎలక్ట్రానిక్, సైన్స్ బోధన పరికరాలను తప్పనిసరిగా విద్యార్థులకు సైన్స్ పై ఆసక్తి పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధన పరికరాలను వినియోగిస్తూ నైపుణ్యవంతంగా విద్యాబోధన చేయాలని కోరారు. పదవతరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి రానున్న పదో తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య డీఈవో వెంట ఉన్నారు.

# ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వరంలో 47 వ రోజు నిత్యాఅన్నదానం, పడిపూజ

- అన్నదాత , పడిపూజ ప్రభులు , గోవిద్ వ్వేకటే శృతి (జివిటి) కుటుంబ సభ్యులు, దంపతులు

**మన్సూరాబాద్, డిసెంబర్ 11, (నగరనిజం)** మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి, సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

# తిమ్మాపూర్ తాండ సర్పంచ్‌గా లతా గెలుపు



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 11(నగర నిజం)** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తండాలో సర్పంచ్ ఎన్నికల ఫలితాలు వెలువడ్డా యి. తిమ్మాపూర్ తాండ సర్పంచ్ గా మెగావత్ లత గెలుపొందారు. గూగ్లవత్ నవ్య పై 12 ఓట్ల మెజారిటీతో లత గెలిచారు. మెగావత్ లతను బి ఆర్ ఎస్ బలపరిచింది.

# శంషాబాద్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ పోరు

- 87 శాతం పోలింగ్ నమోదు

**రాజేంద్రనగర్,డిసెంబర్11 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని 21 గ్రామ పంచాయతీలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ముగిసే సమయానికి మండలం మొత్తం మీద 87 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని 21 గ్రామ పంచాయతీలకు గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలయ్యింది. పెద్దషాపూర్, నర్ఖూడ,పాలమాకుల,పెద్దతూప్ర,ముచ్చింతల్,మల్కారం,రామానుజాపూర్, జూకల్,సుల్తాన్ పల్లి, కవ్వగూడ,ననాజిపూర్ గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరి నిల్చున్నారు. యువ ఓటర్లు ఓటు వేసేందుకు ఆసక్తి చూపని ఈ రోజుల్లో 80, 90 ఏళ్ల



వయసులో ఉన్న వృద్ధులు సైతం ఎంతో హుషారుగా పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులు, వికలాంగుల ను తరలించడానికి సరిపడా వీల్







చైర్లు ఏర్పాటు చేయక పోవడం తో పలు చోట్ల వృద్ధులు, వికలాంగులు పోలింగ్ కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల వికలాంగులు, వృద్ధులను తరలించడానికి పోలీసులు చేయుతనందించారు.

### గట్టి భద్రతా చర్యలు

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శంషాబాద్ మండలం లో గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, వుమెన్ ప్రొటెక్షన్ సెల్ ఏసీపీ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యం లో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద ముందస్తు చర్యగా 144 సెక్షన్ విధించారు.

# అనుమతి లేకుండానే మోడల్ స్కూల్ విద్యార్థులకు సెలవులు

- ఏడీని వివరణ కోరగా ఎలాంటి సెలవులు లేవన్న వైనం



**మహేశ్వరం,డిసెంబర్ 11, (నగరనిజం) :** మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపి ఎలాంటి అనుమతి లేకుండానే ఇంటర్ విద్యార్థులకు సెలవులు ప్రకటించారు. ముఖ్యంగా బుధవారం , గురువారం, ఇంటర్ విద్యార్థులకు స్వయంగా క్లాస్‌రూమ్‌లలోకి వెళ్లి స్కూల్‌కి రావొద్దని ప్రిన్సిపాల్ చెప్పడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. విద్యా నియమాల ప్రకారం ఎలాంటి సెలవులు ప్రకటించాలన్నా జిల్లా విద్యాధికారుల అనుమతి తప్పనిసరి. అయితే ప్రిన్సిపాల్ ఏ విధమైన సమాచారం లేకుండా విద్యార్థులకు సెలవులు ప్రకటించడం అనుమానాస్పదంగా ఉందని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు 10 మంది ఉపాధ్యాయులు వచ్చినప్పటికీ విద్యార్థులను స్కూలుకు రావద్దని చెప్పడంలో అంతర్యం ఏంటో అని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తు గతంలో స్కావెంజర్ల జీతాలపై అవకతవకలు జరగడంతో ప్రిన్సిపాల్ గోపి పై అనుమానాలు మరింత బలపడుతున్నాయి. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే దర్యాప్తు చేసి మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మోడల్ స్కూల్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్ తో పాటు ఎంఈఓ ను వివరణ కోరగా ఎలాంటి సెలవులు లేవని వివరించారు. పోలింగ్ కేంద్రాలు ఎగ్జామ్ సెంటర్లు ఉంటేనే సెలవులు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పాఠశాలలో నియమాలు, విధానాలు కచ్చితంగా అమలవాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యా శాఖ ఈ విషయంపై స్పందించి తగిన చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూడాలి.

# సీపీఐ(ఎం) నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 11 ( నగరనిజం ) :** బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు జంగిలి రాజశేఖర్, యాదగిరి, జగన్, దయానంద్, దావీధ్, మహిళలు, కప్పపహాడ్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బింగి గీత, బీఆర్ఎస్వీ నేత నిట్టూ జగదీష్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనను చూసి ప్రజలంతా విసుగు చెందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ మోసాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని సూచించారు. గ్రామాల్లో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుతల జలంధర్ గౌడ్, సీనియర్ నాయకులు శంకరయ్య గౌడ్, యాదయ్య, శంకర్, ప్రభాకర్, జగన్, దాసు, లింగం, తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణానికి తరలిన సందర్శకులు

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 11 ( నగరనిజం ) :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లు, కార్పొరేట్ కంపెనీల స్టాళ్లను నేడు (గురువారం) పెద్ద ఎత్తున సాధారణ ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు సందర్శించారు. నేడు ఉదయం నుండే పెద్ద సంఖ్యలో ఈ స్టాళ్లను దర్శించడానికి బారులు తీరారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమాలు "డిస్కవర్ తెలంగాణ కల్చరల్ హెరిటేజ్ అండ్ నెక్స్ట్-జెన్ టూరిజం" అనే అద్భుతమైన సదస్సుతో ప్రారంభమైంది. వివిధ కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ చరిత్ర, మ్యూజియం సంస్కృతి, పర్యాటక అభివృద్ధి, ఆహార సంస్కృతి తదితర విభిన్న కోణాల్లో విలువైన విశ్లేషణలను ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు వివరించారు. తెలంగాణను ప్రపంచ స్థాయిలో ఒక సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలను వీరు వివరించారు. ఈ






సదస్సులో డా.మామిడి హరి కృష్ణ, బిరద్ రాజారామ్, పి.పద్మావతి, గోపీ బైల్లుప్పాల లు పాల్గొని మాట్లాడారు.. అనంతరం, తెలంగాణ రైజింగ్- ఎంపవరింగ్ ఆల్, గ్రోవింగ్ టుగెదర్ అనే సదస్సులో ప్రముఖులు విద్యార్థులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని మరియు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలపై క్లుప్తంగా వివరించారు ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పేస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్,, కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

# నట్స్‌తోచేసిన కుకీలను విడుదల చేసిన సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్

**హైదరాబాద్ డిసెంబర్ 11(నగర నిజం):** సన్‌ఫీస్ట్ వారి సరికొత్త ఆఫరింగ్‌గా మామ్స్ మ్యాజిక్ ఘీ రోస్టెడ్ నట్స్ కుకీ లు నిలుస్తాయని ఐటీసీ లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ బిస్కెట్లు & కన్ఫెక్షన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కవితా చతుర్వేది అన్నారు. ఈ విడుదలతో, ఈ బ్రాండ్ వినియోగదారులను నెయ్యిలో వేయించిన నట్స్ కుకీల యొక్క అద్వితీయమైన రుచిని తిరిగి కనుగొనమని ఆహ్వానిస్తుందన్నారు. ఇందులో జీడిపప్పులు మాత్రమే కాకుండా బాదం కూడా




Sunfeast Mom's Magic presents the nostalgic taste of Ghee-Roasted Nuts in its latest ad campaign.

ఉంటుంది, అమ్మ ఇష్టపడే విధంగా తయారు చేయబడింది. తరతరాలుగా, తల్లులు ఒక సాధారణ సత్యాన్ని పరిపూర్ణంగా అర్థం చేసుకున్నారు – నెయ్యిలో గింజలను వేయించడం వల్ల రుచి కంటే లోతైనది బయటపడుతుంది. ఇది ఒక ఆత్మీయమైన , ఆకర్షించే సువాసనను విడుదల చేస్తుంది. అది తాకిన ప్రతిదానిలోనూ పూర్తి రుచిని బయటకు తెస్తుంది. ఈ బంగారు నెయ్యి సువాసనను వేయించిన గింజల క్రంచ్‌తో కలిపి, ఈ కుకీ నోటిలో కరిగిపోయే అనుభవాన్ని , ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. "నెయ్యిలో గింజలను వేయించడం అనేది భారతీయ వంటలలో అత్యంత విలువైన ఆచారాలలో ఒకటి. అమ్మలు చేసిన విధంగా నెయ్యిలో వేయించిన గింజలను ఉపయోగించి మామ్స్ మ్యాజిక్ ఘీ రోస్టెడ్ నట్స్‌తో మేము ఆ సిగ్నేచర్ నోస్టాల్జియాను కుకీలో తిరిగి సృష్టించాలనుకున్నాము అని చెప్పారు. బిస్కెట్ కొరికిన ప్రతిసారి ఆ సుపరిచితమైన ఆత్మీయత మరియు సౌకర్యాన్ని గుర్తుకు తెచ్చే రీతిలో రూపొందించబడింది" అని అన్నారు. ఈ భారతదేశ వ్యాప్త విడుదలకు ఓగిల్వీ రూపొందించిన కొత్త టీవీసీ మద్దతు ఇస్తోంది. ఈ ప్రకటన ప్రచారం, ఈ భావోద్వేగాన్ని సున్నితమైన, జీవితపు అద్వితీయమైన క్షణం ద్వారా సజీవంగా తీసుకువస్తుందని కొత్త చిత్రం గురించి ఓగిల్వీ సౌత్ చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ పునీత్ కపూర్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి ఊపునిచ్చిన జూబ్లీహిల్స్ గెలుపు

- గ్రేటర్‌లో విజయ శంఖారావం

### మోగించేందుకు బండి రమేష్ పిలుపు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11 (నగర నిజం ప్రతినిధి):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం, గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభావం మరింత విస్తరిస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. గురువారం ఆయన కూకట్పల్లి హేమదుర్గా భవన్‌లో బ్లాక్, డివిజన్ అధ్యక్షులు, మహిళా విభాగం, ఎన్ఎస్‌యూఐ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ, రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని 15 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం





చేస్తుందని నమ్మకంగా తెలిపారు. "ప్రజలలో కాంగ్రెస్‌పై నమ్మకం గగనానికి చేరింది. ఈ వేగాన్ని కొనసాగించడమే మన లక్ష్యం" అని అన్నారు. డివిజన్ల పునర్విభజన, పేర్ల మార్పు అంశాలపై పార్టీ నాయకులతో చర్చించి, "ప్రాంతాల నైసర్గిక స్వరూపాన్ని కాపాడేలా ముందుకు సాగుతాం" అని రమేష్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని ఆయన అన్నారు. "రాష్ట్ర పాలన పరుగులు పెడుతోంది. ప్రజల అంచనాలకు మించి కాంగ్రెస్ ప్రభుత్వం సేవలు అందిస్తోంది," అని పేర్కొన్నారు. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ విధానాలను విస్తృతంగా ప్రచారం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువకాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ, బీసీ, సేవ్ దళ్ విభాగాల నాయకులు పాల్గొన్నారు.






# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 11 ( నగరనిజం ) :** దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో కలకొండ నిఖిల్ కన్నెస్వామి నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శ్రావణమాసం, కార్తీకమాసం ప్రత్యేక పూజలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిస్తున్నదని చెప్పారు. యువత ఆద్యాత్మిక మార్గంలో పయనించడం శుభపరిణామం అన్నారు. దనరాజ్ గురుస్వామి, జనార్ధన్ గౌడ్ గురుస్వాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్నదాన ప్రభువు కలకొండ జంగయ్య, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బుగ్గరాములు, మాజీ సర్పంచులు యాదగిరి, యెర్నాగి జయమ్మ, బీరప్ప, మాజీ ఎంపిటిసి బండ ఎంకమ్మ, బత్తుల విజయరంగారెడ్డి, సామ రవీందర్ రెడ్డి, వీరన్న, బాష, యాదగిరి, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు కొత్త ఆభరణం

- వై-జంక్షన్ మాల్ ఘన ప్రారంభం
- దేశవ్యాప్తంగా వాణిజ్య విస్తరణలో కొత్త అధ్యాయం రాసిన లేక్ షోర్ సంస్థ



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11 ( నగర నిజం (ప్రతినిధి):** భారతదేశ రిటైల్ రంగంలో తన ప్రాభవాన్ని మరింత విస్తరించుకుంటూ, లేక్ షోర్ సంస్థ హైదరాబాద్ నగరంలో వై-జంక్షన్ వాణిజ్య సముదాయాన్ని గురువారం ఘనంగా ప్రారంభించింది. ఇది సంస్థ నిర్వహణలోని దేశవ్యాప్తంగా ఆరవ ప్రధాన వాణిజ్య కేంద్రంగా నిలిచింది. నగరంలోని అత్యధిక జనసాంద్రత గల బాలానగర్%-%కూకట్‌పల్లి కూడలి వద్ద నిర్మించబడిన ఈ సముదాయం, ఆధునిక వాణిజ్య సదుపాయాలతో పాటు కమ్యూనిటీ అనుబంధాన్ని ప్రతిబింబించే విధంగా రూపుదిద్దుకుంది. కొనుగోలు, ఆహారం, వినోదం, కుటుంబ సమయాన్ని కలిపిన ఈ సమగ్ర వాణిజ్య కేంద్రం నగర ప్రజలకు ఒకే చోట అన్ని అవసరాలను అందించే గమ్యస్థానంగా నిలవనుంది. దాదాపు 1.6 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ వాణిజ్య సముదాయం, దాదాపు ఎనిమిదేళ్ల తరువాత ఈ ప్రాంతంలో ఆవిష్కృతమవుతున్న తొలి భారీ వాణిజ్య ప్రాజెక్టుగా గుర్తింపు పొందింది. భారత హరిత భవన మండలి నుండి స్వర్ణ స్థాయి ప్రమాణం పొందిన ఈ నిర్మాణం, పర్యావరణహిత సాంకేతికతకు నిదర్శనం. ఢిల్లీ పరిసర ప్రాంతాలు, ముంబై, పూణే వంటి ప్రధాన నగరాలలో ఇప్పటికే విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న లేక్ షోర్ సంస్థ, ఇప్పుడు హైదరాబాద్ మార్కెట్లో అడుగుపెట్టడం ద్వారా దక్షిణ భారత వాణిజ్య రంగంలో తన ఉనికిని బలపరిచింది. లేక్ షోర్ సంస్థ సహ వ్యవస్థాపకుడు మరియు ప్రధాన నిర్వాహక అధికారి అశ్విన్ పూరి మాట్లాడుతూ "వై-జంక్షన్ ద్వారా సహజమైన, ఆహ్లాదకరమైన మరియు కమ్యూనిటీతో మమేకమయ్యే గమ్యస్థానాన్ని సృష్టించడమే మా లక్ష్యం. ఈ ప్రాంత ప్రజలు చాలా కాలంగా ఇలాంటి అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్నారు. రోజు వారీ జీవితంలో విలువను జోడించే అనుభవాన్ని వై-జంక్షన్ అందిస్తుంది. కొనుగోలు, భోజనం లేదా కుటుంబ సమయాన్ని గడపడం ఏదైనా కావొచ్చు ‌ ఈ వాణిజ్య కేంద్రం స్థానికులకు ఆ అనుభూతిని మరింతగా అందిస్తుంది" అని తెలిపారు. ఈ సముదాయంలో లైఫ్ స్టైల్, హెచ్ అండ్ ఎం, స్టైల్ యూనియన్, మాక్స్, ఆర్ అండ్ బి, స్పార్, హోమ్ సెంటర్, రిలయన్స్ డిజిటల్ వంటి దేశీయ, అంతర్జాతీయ ప్రముఖ బ్రాండ్లు కార్యకలాపాలు ప్రారంభించాయి. మొత్తం 250కు పైగా దుకాణాలు, 40కు పైగా ఆహార, పానీయ కేంద్రాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్‌లో తొలిసారిగా నెక్స్ట్, బేబీ షాప్, ప్రీమియం ఎలక్ట్రానిక్స్ బ్రాండ్లు కూడా ఇక్కడ ప్రారంభం కానున్నాయి. అయితే వీటి స్థానంలో పూర్తిగా తెలుగు పదాలతో చెప్పాలంటే ‌ ఈ సముదాయంలో దేశీయ, అంతర్జాతీయ దుస్తుల, గృహోపకరణాల, వినోద, ఆహార సంస్థలు తమ శాఖలను ప్రారంభించాయి. ఐదో అంతస్తులో నిర్మించిన "పార్క్ విభాగం" అనే తెరచిన కమ్యూనిటీ స్థలం ఈ ప్రాజెక్టుకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ ప్రదేశంలో కుటుంబాల కోసం పిల్లల ఆట స్థలాలు, విశ్రాంతి కూర్చోవడానికి చోటులు, సామాజిక కార్యకలాపాల వేదికలు ఏర్పాటు చేశారు. అదనంగా, వినోద విభాగంలో తొమ్మిది తెరల చిత్రమందిరం ఉండగా, అందులో ఒకది పిల్లల చిత్రాలకు ప్రత్యేకంగా కేటాయించబడింది. అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన విశాల తెర ప్రదర్శన మందిరం కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమైంది. ఈ ప్రారంభంతో, లేక్ షోర్ సంస్థ భారతదేశంలోని అగ్రశ్రేణి వాణిజ్య నిర్మాణ సంస్థలలో ఒకటిగా తన స్థానాన్ని మరింత బలపరచుకుంది. ప్రస్తుతం సంస్థకు 6.3 మిలియన్ చదరపు అడుగుల స్థలంలో వ్యాపార కార్యకలాపాలు జరుగుతున్నాయి. మొత్తం వెయ్యికి పైగా దుకాణాలు, 25 మిలియన్లకు పైగా వార్షిక సందర్శకులు ఈ సంస్థ విజయాన్ని ప్రతిబింబిస్తున్నాయి. హైదరాబాద్ నగరానికి వై-జంక్షన్ మాల్ మరో కొత్త రత్నంగా, నగర జీవనశైలికి కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చింది.

# సర్పంచ్ ఎన్నికల్లో అన్నపై చెల్లెలి విజయం

**కోరుట్ల డిసెంబర్ 11 (నగర నిజం)** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో సర్పంచ్ బరిలో నిలిచిన అన్నా చెల్లెళ్ళలో చెల్లెలు గెలుపొందింది. స్రవంతికి 477 ఓట్లు పోలవ్వగా, సమీప ప్రత్యర్థి రమేష్ కి 416 ఓట్లు, అన్న శివ కి 41 ఓట్లు పోలయ్యాయి. దీంతో స్రవంతి 61 ఓట్లు ఆదిక్యంతో విజయం సాధించారు. తన గెలుపునకు సహకరించిన గ్రామస్తులకు స్రవంతి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశతో కాదు.. ఆశయంతో మీ ముందుకు వస్తున్న.. ఆశీర్వదించండి

- గ్రామంలో హనుమాన్ గుడి, గ్రంథాలయం ఏర్పాటుకు కృషి
- అభివృద్ధే ధ్యేయం, ప్రజాసేవే మా లక్ష్యం
- అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అండగా ఉంటా
- అవకాశవాదుల ప్రోలోభాలకు ఓటర్లు లొంగొద్దు
- ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి
- నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తా
- కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి
- కాగజ్ ఘాట్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా - నర్సింహ రెడ్డి
- కాగజ్ ఘాట్ లో మద్దతు ధారులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 11 ( నగరనిజం ) :** తొలిసారిగా ప్రజాసేవకు అంకితమవుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కాగజ్ ఘాట్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా - నర్సింహ రెడ్డి గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మంచాల మండలం కాగజ్ ఘాట్ గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బాకారం శిల్పా - నర్సింహ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... మండలంలోని కాగజ్ ఘాట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముంగిటకు వస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని, గ్రామస్థుల మద్ధతుతో కూడగట్టుకొని ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో హనుమాన్ గుడిని నిర్మిస్తామన్నారు. యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి, ప్రతి సంక్రాంతికి క్రీడోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో యువతకు సహాయం చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే నాయకురాలిగా సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో ప్రత్యేకంగా వాడవాడలా, గల్లిగల్లిలో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దుతానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. నూతన ఫించన్లు, రేషన్ కార్డుల కొరకు కృషి చేస్తానని తెలిపారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి ఓటు ద్వారా మద్దతు తెలిపి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని గ్రామ ప్రజలను ఆమె కోరారు. ఎన్నికల ప్రచారంలో నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.







# గెలిపించండి... ఐదేండ్లు అండగా ఉంటా





- గ్రామంలో విద్యా, వైద్యానికి మొదటి ప్రాధాన్యత
- యువతకు క్రీడా ప్రాంగణం, గ్రంథాలయ ఏర్పాటుకు కృషి
- కురుమిద్ద గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా
- ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- కురుమిద్ద గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గోపలి ఏమీమా
- మద్దతు దారులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 11 ( నగరనిజం ) :** సర్పంచ్ గా గెలిచిన తరువాత ఐదేండ్లు అండగా ఉంటానని, ఓటర్లు ఆలోచించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనకు అవకాశం కల్పించాలని కురుమిద్ద గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గోపలి ఏమీమా ( పంతులమ్మ ) అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం యాచారం మండలం కురుమిద్ద గ్రామంలో మద్దతు దారులతో కలిసి సర్పంచ్ అభ్యర్థి గోపలి ఏమీమా ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో మహిళలు గ్రామస్తులు తమకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలుకుతున్నారని అన్నారు. గ్రామంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, ఫించన్లు మంజూరుకు కొరకు కృషి చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పక్షాన నిలబడి, గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, కులాలకు, మతాలకు అతీతంగా కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు, గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పేద ప్రజల సమస్యలను తీర్చడానికి ఎన్నికల్లో వచ్చానని, తనను గ్రామ ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తూ, ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడతానన్నారు. ప్రజా అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానన్నారు. కావున గ్రామ ప్రజలంతా ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీ గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE